మహిళలకు ప్రత్యేక జాబ్ డ్రైవ్ రేపు

అల్లాపూర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారీస్, ఎన్జీఓ నిర్మాణ్ సంయుక్తంగా శుక్రవారం అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్‌లో స్పెషల్ జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు నిర్మాణ్ ఎన్జీఓ సంస్థ ప్రతినిధి ప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ విద్యార్హత కల్గిన మహిళలకు ప్రత్యేకించి ఈ జాబ్‌మేళా ఏర్పాటు చేశామని, ప్రముఖ ఐటీ కంపెనీలతో పాటు ఉత్పాదక రంగం, ఐటీఈఎస్, రిటైల్, ఫార్మా, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, బీపీఓ రంగాల నుంచి అనేక కంపెనీలు రిక్రూట్‌మెంట్ చేయనున్నాయని ప్రకాష్ తెలిపారు. అర్హత గల అభ్యర్థులకు స్పాట్ ఆఫర్లు అందజేస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటలలోపు గాయత్రినగర్ హరిహర క్షేత్రం దేవస్థానం సమీపంలోని ప్లాట్ నెం.42లో సంప్రదించాలని కోరారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 28 ఏళ్లలోపు ఉండాలని, విద్యార్హతలు తెలిపే రెజ్యూమెతో పాటు టెన్త్, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లు, ఆధార్, 2 పాస్‌పోర్టు సైజు ఫోటోలు తేవాలని సంస్థ ప్రతినిధులు సంపత్, ప్రకాష్ తెలిపారు.

బోయినపల్లి డీఈగా బాధ్యతలు చేపట్టిన గోపాల్‌రావు


గోపాల్‌రావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): బోయినపల్లి విద్యుత్‌శాఖ డీఈగా గోపాల్‌రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల విద్యుత్ శాఖ చేపట్టిన బదిలీలలో ఇక్కడ డీఈగా పని చేసిన భిక్షపతి సైబర్‌సిటీకి బదిలీపై వెళ్లడంతో రంగారెడ్డి జిల్లా మాస్టర్ ప్లాన్ డీఈగా విధులు నిర్వహిస్తున్న గోపాల్‌రావు బదిలీపై బోయిన్‌పల్లి డిఈగా వచ్చారు. బాధ్యతలు చేపట్టిన డీఈని సీబీడీ ఏడీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ లక్ష్మీనారాయణ, సీబీడీ సిబ్బంది, ఏడీఈలు, ఏఈలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు


సీఐకి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

బాలానగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): బాలానగర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహ్మరాజును కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, నేతలు గోపిశెట్టి రాఘవేంద్ర, మున్సిపల్ మాజీ వైస్‌ప్రెసిడెంట్ లక్ష్మయ్య, సతీష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అక్రం సీఐని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

● బండిని కలిసిన కాంగ్రెస్ నేతలు

కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌ను నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు బాలానగర్ పార్టీ కార్యాలయంలో కలిశారు. డివిజన్ల వారీగా డివిజన్‌లలో నెలకొన్న సమస్యలపై బండి రమేష్‌తో చర్చించారు.

సద్భావనా అవార్డుల ప్రదానోత్సవానికి బండి రమేష్‌కు ఆహ్వానం

ఫతేనగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఈ నెల 19న నిర్వహించనున్న సద్భావన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, పార్టీ నాయకులకు గోపిశెట్టి రాఘవేంద్ర ఆహ్వాన పత్రికను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో కుల, మత విద్వేశాలు లేకుండా ఉండాలని రాజీవ్‌గాంధీ నిత్యం తపించేవాడని, 1990, అక్టోబరు 19న ఆయన హైదరాబాద్‌కు వచ్చినప్పుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రస్తుత బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సద్భావన పేరుతో చేపట్టిన కార్యక్రమంలో చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ పార్టీ జెండాను ఎగురవేసారని అప్పటి నుంచి ఈ కార్యక్రమం కొనసాగుతోందని ఆయన తెలిపారు. శేరి సతీష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ పట్లోళ్ల నాగిరెడ్డి, అశోక్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువులో చేపపిల్లలను వదిలేందుకు కృషి చేస్తా

షాపూర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గాజులరామారం పెద్దచెరువులో చేపపిల్లలను పెంచేందుకు చేపపిల్లలను వదిలేందుకు కృషి చేయాలని మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ ఛైర్మన్ మన్నే రాజు, గాజులరామారం ఫిషరీస్ సొసైటి జనరల్ సెక్రటరీ ఈగ ఆంజనేయులు కోరారు. మన్నే రాజును ఈగ ఆంజనేయులు సూరారంలోని ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు వెంకటేష్‌ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

సమస్య ఏదైనా సరే పరిష్కరించేందుకే మేమున్నాం

ప్రశ్నించే హక్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ● 'ఆంధ్రజ్యోతి'తో కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ హరికృష్ణయ్య

ఇంటర్వ్యూ...



కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్ 16 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ప్రశ్నించే హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాప్రయోజనాల కోసం అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించి పనులు చేయించుకునే విధంగా ప్రజలు భాగస్వాములు కావాలని జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ డీసీ (డిప్యూటీ కమిషనర్) హరికృష్ణయ్య అన్నారు. ప్రజలు, ప్రభుత్వ అధికారులు వేర్వేరు కాదని, ప్రజలకు సేవలు అందించేందుకే తామున్నామని తెలిపారు. సమస్య ఏదైనా వాటిని పరిష్కరించే బాధ్యత తమదేనని ఆయన తెలిపారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి: సర్కిల్ పరిధిలో అభివృద్ధి, పనులు సాగుతున్న తీరు ఎలా ఉంది.

డీసీ: ప్రస్తుతం రానున్న రెండు, మూడు నెలల పాటు సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం, కమ్యూనిటీహాల్స్ పనుల కోసం రూ.3 నుంచి రూ.4 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయి. కూకట్‌పల్లి, బాలానగర్ మండలాల పరిధిలో ప్రభుత్వ స్థలాలు ఉంటే ఇవ్వాలని తహసీల్దార్‌లకు లేఖలు రాశాం. 200 గజాల నుంచి ఎంత స్థలం ఇచ్చినా వాటిని ప్రజాప్రయోజనాల కోసం ఆయా కాలనీలు, బస్తీల ప్రజలు ఉపయోగించుకునేలా అభివృద్ధి చేసే యోచనలో ఉన్నాం.

పరిసరాల పరిశుభ్రతపై ఏం చేస్తున్నారు

బహిరంగ ప్రదేశాల్లో జీవీపీ పాయింట్లు లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా. నేను వచ్చే సరికి 82 జీవీపీ పాయింట్లు ఉండగా.. 78 ఎత్తేశాం. బాలానగర్‌లో రెండు, ఓల్డ్‌బోయిన్‌పల్లిలో రెండు చొప్పున ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లోన బస్తీల ప్రజలకు అవగాహన కల్పించి, ఆటో రిక్షాల్లో చెత్తవేసేలా చూస్తున్నాం. త్వరలోనే బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేయకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

అక్రమ నిర్మాణాలపై తీసుకుంటున్న చర్యలు ఏమిటి

అక్రమ నిర్మాణాలను ఎప్పటికప్పుడు గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నాం. ప్రజలు, నాయకులు, స్వచ్ఛంద సంస్థల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని మా సిబ్బందిని పంపించి క్షేత్రస్థాయిలో పనుల గురించి ఆరా తీస్తున్నాం. నోటీసులకు స్పందించి పనులు ఆపకపోతే ఎస్‌టీపీకి లేఖ రాస్తున్నాం. అక్కడ వారు నిర్మాణాలను కూల్చివేయడం, సీజ్ చేయడం నిరంతరం జరుగుతున్న ప్రక్రియ. ఇప్పటికే 70 భవనాలకు నోటీసులు ఇచ్చాం. ప్రభుత్వ నిబంధనలు, న్యాయస్థానాలకు లోబడి మా పరిధిలో మేము ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం.

ఆస్తి పన్ను వసూళ్లు ఎలా ఉన్నాయి

2024-25లో రూ.125 కోట్ల పన్ను వసూళ్ల కావాల్సి ఉండగా.. రూ.100 కోట్లు వసూలు చేయమని ఆదేశాలున్నాయి. ఇప్పటికే మొదటి ఆరు నెలల్లోనే రూ.60 కోట్లు వసూలు చేశాం. సెల్ఫ్ అసెస్‌మెంట్ విషయంలో నిర్మాణదారులు కావాలని తప్పు చేస్తే భారీ జరిమానాలు విధిస్తాం. నగదు తీసుకోకపోవడంతో బస్తీల్లో ఆస్తిపన్ను వసూళ్లు బాగా తగ్గిపోయాయి. మాకు ఇచ్చిన టార్గెట్ 100 శాతం రీచ్ అయ్యేందుకు వారం వారం సమీక్షలు చేస్తూ పన్ను వసూళ్లను వేగవంతం చేస్తున్నాం.

ప్రజలకు మీరిచ్చే సందేశం

స్వార్థం లేకుండా కాలనీలు, బస్తీల ప్రజల కోసం ఉపయోగపడేందుకు ఏ పని కోసమైనా మమ్మల్ని సంప్రదించొచ్చు. ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా ప్రజల కోసం ఏ పని అడిగినా మేము కాదనం. ప్రతీ సోమవారం ప్రజావాణి లేదా పనిదినాల్లో సాయంత్రం 3 నుంచి 4 గంటల మధ్యలో నేరుగా నన్ను కలిసి రాతపూర్వకంగా సమస్యను తెలియజేస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటా.

వీధికుక్కల స్వైర విహారం

షాపూర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): వీధికుక్కలు కాలనీలు, బస్తీల్లో స్వైరవిహారం చేస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా వీధుల్లో గుంపులు, గుంపులుగా సంచరిస్తు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను, వాహనదారులను వెంబడిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ విషయంపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారే తప్పా శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టుకెళ్లిన కుక్కలను ఇంజక్షన్‌లు చేసి వారం రోజుల తరువాత గుట్టుచప్పుడు కాకుండా కాలనీల్లో వదిలి వేస్తున్నట్లు తెలిపారు.

● ఏడుపాయల వనదుర్గామాతకు శ్రీరంగం పూజలు



కూకట్‌పల్లి కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏడుపాయల వనదుర్గామాతను బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్ర త్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కృష్ణరాజ్‌పుత్, కృష్ణచైతన్య, జబీన్ కోషి పాల్గొన్నారు.

- ఫతేనగర్, ఆంధ్రజ్యోతి

ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు


ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెబుతున్న వెస్ట్‌జోన్‌బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు


ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మారేళ్ల శ్రీనివాసరావు

గచ్చిబౌలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జన్మదినం సందర్భంగా నరేడ్‌కో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ట్రెజరర్ సుభాష్‌బాబు, ఈసీ మెంబర్స్ నరేంద్రప్రసాద్, దుర్గారెడ్డి, మట్టా రమేష్, పవన్‌నాయుడు, సుధీర్‌బాబు, సభ్యులు శ్రీనివాసరావు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలకు

కూకట్‌పల్లి విద్యార్థి


అభిరాజ్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బ్యాండ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలకు కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న పెండ్యాల అభిరాజ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అండర్-19 బాయ్స్ పోటీలు ఓల్డ్ అల్వాల్ సికింద్రాబాద్‌లో నిర్వహించిన పోటీల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంకట్ బుధవారం తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్, ఫ్యాకల్టీ అభిరాజ్‌ను అభినందించారు.

బాలానగర్‌లో వ్యర్థాల తొలగింపు


వినాయకనగర్ చెట్లకొమ్మను తొలగిస్తున్న సిబ్బంది

బాలానగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో నెగసీ (ఇంట్లో పనికిరాని వస్తువులు, చెట్ల కొమ్మలు) వ్యర్థాల తొలగింపును చేపట్టారు. ఫేజ్-1లో 7 రోజుల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా తొలిరోజు బాలానగర్ డివిజన్ పరిధి గడ్డి చేను, ఫిరోజ్‌గూడలో ప్రాంతాల్లో రోడ్ల పక్కన పడేసిన వ్యర్థాలు, చెట్ల కొమ్మలను తొలగించారు. కూకట్‌పల్లిలో శానిటరీ సూపర్‌వైజర్ మనోహర్‌రెడ్డి పర్యవేక్షణలో చెట్ల కొమ్మల తొలగింపు చేపట్టారు.

మూసాపేట సర్కిల్‌లో అమలైన 'లిగాసి వేస్ట్ డ్రైవ్'


పాండురంగనగర్‌లో వర్థ్యాలను తొలగిస్తున్న దృశ్యం

అల్లాపూర్, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశానుసారం ఈనెల 16 నుంచి 22 వరకు స్పెషల్ లిగాసి వేస్ట్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం అల్లాపూర్‌లో డ్రైవ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. మూసాపేట్ సర్కిల్ ఉప కమిషనరు రమేష్, ఏఎంఓహెచ్, కార్తిక్‌లు ఈ కార్యక్రమానికి అల్లాపూర్ డివిజన్‌లో శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా మూసాపేట్ డివిజన్ పరిధిలోని పాండురంగానగర్, మోతీనగర్‌లోని వీధుల్లో చెత్తలను వాహనాల్లో తరలించారు. మూడు రోజుల పాటు చెత్తను తరలించనున్నారు.


గుల్‌మొహర్‌పార్కు కాలనీ కూడలి వద్ద స్తంభించిన ట్రాఫిక్

నిత్యం ట్రాఫిక్‌జాం

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

గచ్చిబౌలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం, హఫీజ్‌పేట ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 9.30 గంటల వరకు ఈ ప్రాంతం గుండా ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారు. ఈ ప్రాంతంలో జనాభాకు తగిన విధంగా రోడ్ల విస్తరణ జరగకపోవడం, అభివృద్ధి పనుల పేరుతో నెలల తరబడి తవ్వకాలు చేయడం కారణమని స్థానికులు వాపోతున్నారు. మరికొన్ని చోట్ల పనులు ప్రారంభించి మధ్యలో వదిలివేడంతో ఈ సమస్య మరింత జఠిలంగా మారిందన్నారు. కొండాపూర్ బొటానికల్ గార్డెన్‌మీదుగా మసీద్‌బండ, పాత ముంబై రహదారిని వంద అడుగుల రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. అయితే మసీద్‌బండ గ్రామంలో ఎక్కువశాతం ఇళ్లు కోల్పోతున్న దృష్ట్యా ఈ పనులు 8 ఏళ్లుగా నిలిచిపోయాయి. ఫలితంగా ఈ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుంది.

● గచ్చిబౌలి చౌరస్తా నుంచి లింగంపల్లి వరకు ఉన్న పాత ముంబై రహదారి రోడ్డు విస్తరణ కోసం పనులు ప్రారంభించారు. రాయదుర్గం, గచ్చిబౌలి మీదుగా పనులు పూర్తి చేసి జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయం వరకు రోడ్డును విస్తరించి వదిలేశారు. జోనల్ కార్యాలయం నుంచి లింగంపల్లి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు పనులు నిలిచిపోయాయి. ఇలా మియాపూర్ నుంచి గచ్చిబౌలి వరకు, మాదాపూర్ హైటెక్‌సిటీ తదితర ప్రాంతాల్లో కూడా ఇదే సమస్యలున్నాయి. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు. అదే విధంగా ఇటీవల శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రధాన కూడళ్లను ఆధునీకరిస్తామని చెబుతున్న అధికారులు ఆదిశగా ఎక్కడ పనులు ప్రారంభించిన దాఖలాలు లేవు. అనేకసార్లు జడ్సీ ఉపేందర్‌రెడ్డి అధికారులతో కూడళ్లను పరిశీలించారు. ప్రధాన కూడళ్లలో రోడ్డు విస్తర్ణ జరిగితే ఈ సమస్య కొంత వరకు తీర్చవచ్చని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా రోడ్డు విస్తరణ పనులు, చౌరస్తాల ఆధునికీకరణ పనులు వేగంగా పూర్తిచేసి ట్రాఫిక్ సమస్యకు కొంత ఉపశమనం లభిస్తుందని కాలనీవాసులు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వ హోమియో ఆస్పత్రి మూసివేత

- ● నిరుపయోగంగా మారిన మందులు
- ● కనిపించని లక్షలు విలువ చేసే ఫర్నిచర్
- ● ఇబ్బందులు పడుతున్న రోగులు


తాళం వేసిన గదిలో ఉన్న మందులు


హోమియోపతి ఆస్పత్రి

గచ్చిబౌలి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పథకాలకు అధికారులు తూట్లు పొడుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఆరోగ్య సంరక్షణ కోసం ఆయుష్మాన్‌భారత్ పథకాన్ని 2012లో ప్రవేశపెట్టింది.


ఈ పథకం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మరోవైపు హోమియోపతి ఆస్పత్రిని ప్రారంభించారు. కానీ కొద్ది రోజులకే జిల్లా, మండల వైద్యాధికారులు ఈ ఆస్పత్రిని పూర్తిగా మూసివేశారు.

హోమియోపతి ఆస్పత్రిని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించి మందులు, ఫర్నిచర్ సమకూర్చి వైద్యులు, సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించింది. ఈ సిబ్బందికి ప్రతినెలా జీతభత్యాలు, మందులు సైతం కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తోంది. అలాంటి ప్రజా సంక్షేమ పథకాన్ని శేరిలింగంపల్లి, జిల్లా వైద్యాధికారులు తూట్లు పొడుస్తున్నారు. 2012లో లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ హోమియో ఆస్పత్రిని ప్రారంభించారు. వెంటనే సిబ్బందిని, కావాల్సిన పరికరాలు, ఫర్నిచర్ సైతం సమకూర్చింది. అయితే కొన్నాళ్ల సజావుగా సాగిన ఈ ఆస్పత్రిని ప్రస్తుతం మూసివేశారు. కేంద్ర ప్రభుత్వానికి తెలియకుండానే ఈ ఆస్పత్రిని శేరిలింగంపల్లి, జిల్లా వైద్యాధికారులు మూసివేసినట్లు తెలుస్తోంది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులను నోటిమాటతో హఫీజ్‌పేట పట్టణ ఆరోగ్య కేంద్రానికి జిల్లా వైద్యాధికారులు పంపినట్లు సమాచారం. సిబ్బందిని లింగంపల్లి ఆరోగ్యకేంద్రానికి కేటాయించారు. హోమియో ఆస్పత్రి సేవలను నిలిపివేసి అల్లోపతి సేవలకే పరిమితమయ్యారు. ఇక్కడి నుంచి హఫీజ్‌పేట ఆరోగ్య కేంద్రానికి వెళ్లిన హోమియోపతి వైద్యులు అల్లోపతి సేవలు అందిస్తున్నారు. ఇక్కడ అనాధికారికంగా హోమియోపతి డాక్టర్ ఆలోపతి సేవలు అందించడం కొసమెరుపు.

కేంద్ర ప్రభుత్వానికి సమాచారం ఉందా?

ఆలోపతి వైద్యానికి లొంగని సమస్యలను హోమియోపతి వైద్యంతో నయం చేయొచ్చనే నమ్మకంతో కేంద్ర ప్రభుత్వం ఈ ఆస్పత్రిని ఏర్పాటు చేసింది. కొన్నాళ్ల పాటు లింగంపల్లి పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు సజావుగానే అందాయి. ఆ తర్వాత ఆస్పత్రి ఉన్నట్లు సమాచారం కూడా లేకుండా పోయింది. అయితే రంగారెడ్డి జిల్లా వైద్యాధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తూ హోమియో ఆస్పత్రి మూసివేసి అక్కడి సిబ్బందిని ఇతర ఆస్పత్రులకు పంపించారనే ఆరోపణలు వస్తున్నాయి. హోమియోపతి ఆస్పత్రి సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం నెలనెలా జీతాలు చెల్లిస్తూనే ఉంది. హోమియోపతి ఆస్పత్రి మూసివేయడంపై ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆస్పత్రికి కేటాయించిన పరికరాలు, ఫర్నిచర్ ఎమయిందో తెలియడం లేదు. మందులు మాత్రం ఓ గదిలో వేసి తాళం వేశారు. కోట్లాది రూపాయల విలువైన ఔషధాలు నిరుపయోగంగా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై రాష్ట్ర వైద్యాధికారులు, ఆయుష్మాన్‌భారత్ వైద్యాధికారులు స్పందించి లింగంపల్లి ఆరోగ్య కేంద్రంలో ఉన్న హోమియోపతి ఆస్పత్రిని తిరిగి ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్


మ్యాన్‌హోల్‌లో వ్యర్థాలను తొలగిస్తున్న సిబ్బంది

హైదర్‌నగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలని డివిజన్ వీజేఆర్‌నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను స్థానికులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించి జీహెచ్ఎంసీ సిబ్బందితో మ్యాన్‌హోల్స్ క్లీనింగ్ చేయించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మళ్లీ సమస్య పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సంగమేష్, అగ్రవాసు, పోశెట్టిగౌడ్, వర్క్ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సూపర్‌వైజర్ శివ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

జలమండలి అధికారుల నిర్లక్ష్యం.. తాగునీరు వృథా

షాపూర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): జలమండలి అధికారుల నిర్లక్ష్యంతో గాజులరామారం, సూరారం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో తాగునీరు లీకేజీ వృథాగా పోతోంది. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చూస్తాం, చేస్తాం అంటున్నారే తప్పా లీకేజీలకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయడంలో విఫలం మవుతున్నారని ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో నీరు పుష్కలంగా ఉన్నా, రోజు మార్చి రోజు నీరు ఇవ్వవలసి ఉండగా, 3, 4 రోజులకొకసారి ఇస్తున్నారని, వచ్చేనీరు కూడా పూర్తి సమయంలో కోతలు విధిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గాజులరామారం ప్రధాన రహదారిలోని షాపూర్‌నగర్ జలమండలి కార్యాలయానికి కూతవేటు దూరంలో ప్రభుత్వ ఆస్పత్రి మూల మలుపు వద్ద నిత్యం లీకేజీ వల్ల రోడ్డంతా జలమయం అవుతుంది. ఇదే రోడ్డులోని బొంబాయి హోటల్ వద్ద నిత్యం నీరు లీకే రహదారిలో వెళ్లే వాహనాలతో పాదాచారులు తడిచి ముద్దవుతున్నారు.

హన్మంత్‌రెడ్డి చొరవతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

దుండిగల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ, గండిమైసమ్మ చౌరస్తాలోని 10వ వార్డులో పది సంవత్సరాలుగా పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్య కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి చొరవతో పరిష్కారమయిందని శంకర్‌నాయక్‌నగర్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంకర్‌నగర్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు అధికారుల చుట్టూ సంవత్సరాల తరబడి తిరుగుతూనే ఉన్నారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. ఈ 10వ వార్డులో శంకర్‌నగర్‌వాసుల అపార్టుమెంట్‌లోకి వస్తు న్న డ్రైనేజీ కారణంగా ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, తమకు ఈ సమస్య నుంచి విముక్తి కలిగించాలని హన్మంత్‌రెడ్డిని కలిసి తమ బాధను వినిపించారు. దీంతో స్పందించిన హన్మంత్‌రెడ్డి దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఏఈ, డీఈ వర్కింగ్ ఇనిస్పెక్టర్లతో మాట్లాడి చివరకు గతంలో వేసిన చిన్న పాటి డ్రైనేజీ పైప్‌లైన్‌లు తొలగించి, పెద్ద పైప్‌లైన్ వేయించి సమస్యను పరిష్కరించారు.


అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కేసు

● నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్


సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ రష్మీ పెరుమాళ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నగరంలో హోటళ్లు, లాడ్జిలల్లో జరి గే సమావేశాలు, సదస్సులకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ అన్నారు. నార్త్‌జోన్ పరిధిలోని హోటళ్లు, లాడ్జిల నిర్వాహకులతో బుధవారం డీసీపీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. హోటళ్లు, లాడ్జీలల్లో వ్యభిచారం, డ్రగ్స్ వినియోగం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవడం నిర్వాహకుల బాధ్యతనే అన్నారు. ఆయా హోటళ్లలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే హోటళ్లను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఆస్తిపన్ను వందశాతం వసూలు చేయాలి: జడ్సీ



అధికారులతో మాట్లాడుతున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

గచ్చిబౌలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేయాలని, సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేసి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులకు పిలుపునిచ్చారు. బుధవారం తన చాంబర్‌లో వెస్ట్‌జోన్ పరిధిలోని సర్కిళ్ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా సర్కిళ్లలో కొన్ని ప్రాంతాలు 34 డాకెట్లుగా సమీక్షించారు. అనంతరం జడ్సీ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.749.15 కోట్లు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, ఇప్పటి వరకు 299.35కోట్లు మాత్రమే వసూలు చేయడం జరిగిదన్నారు. గడువులోగా లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నం అందరూ చేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఆస్తిపన్ను వసూళ్లు సరిగా జరగడం లేదని, బిల్లు కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు విధులు సక్రమంగా నిర్వహించాలని మందలించారు. శేరిలింగంపల్లి, చందానగర్, పటాన్‌చెరు, యూసఫ్‌గూడ ఉపకమిషనర్లు, ఏఎంసీలు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

త్రోబాల్‌లో ప్రతిభ కనబరిచిన స్వాతికి అభినందనలు

గచ్చిబౌలి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): థాయిలాండ్‌లోని బ్యాంక్‌హాక్‌లో అక్టోబరు 10, 11, 12 తేదీల్లో జరిగిన ఇంటర్నేషనల్ త్రోబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించిన మాదాపూర్‌కు చెందిన ఎర్రగుడ్ల స్వాతియాదవ్‌ను పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే గాంధీ అభినందించారు. ఈ సందర్భంగా స్వాతిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో త్రోబాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచడం రాష్ట్రానికి, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, స్వాతి తండ్రి మధుయాదవ్ పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలి

● జేఎన్‌టీయూఏ మాజీ వీసీ లాల్‌కిషోర్


సెమినార్‌ను ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, కామాక్షిప్రసాద్, లాల్‌కిషోర్, ఉమ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): యువతలో నైపుణ్యాలను పెంచడం కోసం సాంకేతిక విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు అధ్యయనం చేయాలని జేఎన్‌టీయూ అనంతపురం మాజీ ఉపకులపతి డాక్టర్ లాల్‌కిషోర్ సూచించారు. 'వికసిత్‌భారత్-సాంకేతిక విద్యాసంస్థల పాత్ర' అంశంపై జేఎన్‌టీయూ ఆర్‌అండ్‌డీ విభాగం, భారతీయ శిక్షణ మండల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జాతీయ సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాంకేతిక విద్యాసంస్థలు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు స్టార్టప్ కల్చర్‌కు మద్దతివ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూజీసీ మాజీ సభ్యుడు శివరాజ్‌సింగ్ చౌహాన్, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ కామాక్షిప్రసాద్, జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్ ఉమ, పలువురు ఆచార్యులు, పరిశోధకులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న కేటీఆర్

గురుకుల పాఠశాలల్లో చదివి ఉన్నత విద్యనభ్యసిస్తున్న కుత్బుల్లాపూర్‌లోని ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బుధవారం తెలంగాణ భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులను కేటీఆర్ అభినందించారు.

- జీడిమెట్ల (ఆంధ్రజ్యోతి)

పార్కు స్థలాలు అన్యాక్రాంతం

- కోట్ల విలువ చేసే పార్కు స్థలాల ఆక్రమణ
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- జోరందుకున్న అక్రమ నిర్మాణాలు

దుండిగల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట గ్రామ పరిధిలోని లహరి లే-అవుట్‌లో ప్రజల సౌకర్యార్థం వదిలిన రూ. 40 కోట్లు విలువ చేసే ఆరు పార్కు స్థలాల్లో అక్రమ నిర్మాణాలు వెలిశాయి. ఈ విషయం తెలిసి కూడా అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లే-అవుట్‌లో వదిలిన పార్కు స్థలాలను ఆక్రమించి, అడ్డదారిలో రిజిస్ట్రేషన్లు చేయించుకొని, అపార్టుమెంట్లు నిర్మించి కోట్లలో విక్రయాలు చేసుకుంటున్నారు. లహరి లే-అవుట్‌లో సర్వేనెంబరు 541, 542, 543, 544, 545, 546, 547, 548, 549, 560, 561తో పార్కు స్థలాలతో పాటు ఓపెన్ స్థలాలను ఆక్రమించుకొని తప్పుడు కాగితాలు సృష్టించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. వీటిలో ప్రధానంగా క్రీక్ స్కూల్ వద్ద రెండు పార్కులు ఆక్రమించుకొని అక్రమ షెడ్లు నిర్మాణం, ఒక భారీ భవన నిర్మాణం కూడా కొనసాగుతుంది. మరోపక్క వీఎస్ఆర్ కాలేజీ హాస్టల్ వారు ఆక్రమించుకొని దర్జాగా కాంపౌండ్ వాల్ నిర్మాంచారు. ఇదే తరహాలో కత్వ చెరువు సైడ్ మరో పార్కు స్థలంలో రెండు భారీ నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటితో పాటు లహరి గ్రీన్ పార్కు ఎంట్రెన్స్ వద్ద పార్కు స్థలంతో పాటు అవసరాల కోసం వదిలి వేసిన ఖాళీ స్థలంలో భారీ అక్రమ నిర్మాణం కొనసాగుతుంది.



పార్కు స్థలాలను కాపాడాలని దుండిగల్ కమిషనర్ సత్యనారాయణకు వినతిపత్రాన్ని అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఈ లహరిగ్రీన్ పార్కు కాలనీలో 5 నుంచి 10 ఎకరాల పార్కు స్థలాలు, ఓపెన్ స్థలాలు అప్పట్లోనే ప్రజా అవసరాల కోసం వదిలేశారు. కానీ కొందరు అక్రమార్కులు తప్పుడు పత్రాలు, అక్రమ అనుమతులతో పార్కు స్థలాల్లో నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఈ విషయంలో దుండిగల్ మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి. ఈ లహరిగ్రీన్ పార్కు లే-అవుట్‌లో రూ. 40 కోట్లు విలువ చేసే పార్కు స్థలాలు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ఈ అక్రమ నిర్మాణాలు జోరందుకుంటోంది. ఇప్పటికైనా ఈ లహరిగ్రీన్ పార్కు లే-అవుట్‌ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పార్కు స్థలాల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చి వేసి, ప్రజా అవసరాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై బీజేపీ నాయకుడు ఆకుల సతీష్, ఆంజనేయులు, అరుణ్‌రావు, గోపి, రాజు, గణేష్, మహేష్, ముఖేష్, ప్రసాద్‌లు కలిసి కమిషనర్‌కు వినతి సమర్పించారు.

అల్లుకున్న తీగ మొక్కలతో ప్రమాదకరంగా కరెంట్ పోల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్‌పల్లి మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ పక్కన హైటెన్షన్ విద్యుత్ పోల్‌కు దట్టంగా అల్లుకొన్న తీగ మొక్కలతో పోల్ కనిపించకుండా పోయింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పలు ప్రాంతాల్లో ఇటువంటివి కోకొల్లలుగా కనిపిస్తున్నాయి. ప్రమాదాల నివారణకు వీటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

- జీడిమెట్ల (ఆంధ్రజ్యోతి)

హోటళ్లు, లాడ్జీల్లో సమావేశాలకు అనుమతి తీసుకోవాలి

- అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే నిర్వాహకులపై కేసులు : డీసీపీ రష్మీ పెరుమాళ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నగరంలో హోటళ్లు, లాడ్జీల్లో జరిగే సమావేశాలు, సదస్సులకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ అన్నారు. నార్త్‌జోన్ పరిధిలోని హోటళ్లు, లాడ్జీల నిర్వాహకులతో బుధవారం డీసీపీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ హోటళ్లు, లాడ్జీల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవడం నిర్వాహకుల బాధ్యత అన్నారు. ఇలాంటి హోటళ్లను సీజ్ చేయడంతోపాటు నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎలాంటి పోలీస్ అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మెట్రోపోలీస్ లాడ్జ్ నిర్వాహకులపై కేసులు నమోదు చేశామని, సదరు లాడ్జ్‌ను కూడా సీజ్ చేశామని తెలిపారు. ఇటీవల నగరంలోని ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని సమావేశం నిర్వహించినట్లు డీసీపీ తెలిపారు. ఈ సమావేశానికి నార్త్‌జోన్ పరిధిలోని 200 మంది హోటళ్లు, లాడ్జీల నిర్వాహకులు పాల్గొన్నారు.



హోటల్, లాడ్జీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన డీసీపీ రష్మీ పెరుమాళ్

62వ రోజుకు చేరుకున్న నిత్య పూలమాల

షాపూర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంలో చేర్చాలని జరుగుతున్న నిత్య పూలమాల కార్యక్రమం నేటితో 62వ రోజుకు చేరుకుంది. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సూరారంలోని న్యూ శివాలయనగర్‌లోని దళితభవన్‌లో డాక్టర్ అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నియోజకవర్గం ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, దళిత నాయకులు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా దళితసేవా అధ్యక్షుడు డాక్టర్ అవిజే జేమ్స్, కార్యనిర్వాహకుడు అంజన్న, టి. ఎద్దన్న, భాస్కర్, గట్టు అశోక్, హరికిరణ్, నర్సింహారెడ్డి, కరణ్, సెరగడం నర్సింగరావు పాల్గొన్నారు.



డాక్టర్ అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల వేసిన కొలన్ హన్మంత్‌రెడ్డి

పెద్దచెరువులో చేపపిల్లలను వదిలేందుకు కృషిచేస్తా



మన్నేరాజును శాలువాతో సన్మానిస్తున్న సొసైటీ సభ్యులు

షాపూర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మల్కాజ్‌గిరి మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజును గాజులరామారం ఫిషరీస్ సొసైటి జనరల్ సెక్రెటరీ ఈగ ఆంజనేయులు బుధవారం సూరారంలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు గాజులరామారం పెద్దచెరువులో చేపపిల్లలను పెంచేందుకు, చేపపిల్లలను వదిలేందుకు కృషిచేయాలని కోరారు. అనంతరం వారు రాజుకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. దీనిపై స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి త్వరలోనే చేపపిల్లలను వదిలేందుకు ప్రయత్నిస్తానన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు వెంకటేష్‌ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తా



ఆస్పత్రి వద్ద మృత దేహాలను పరిశీలించి వస్తున్న మదన్ గౌడ్

షాపూర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని సబోరా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కార్మికులు ప్రమాదవశాత్తు ట్యాంక్‌లో పడి దుర్మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న శ్రమశక్తి అవార్డు గ్రహీత, రాష్ట్ర కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసున్నారు. బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం అందేటట్లు కృషి చేస్తామని, న్యాయం జరిగే వరకు పోరాడుతామని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

23 నుంచి 29 వరకు స్పెషల్ డ్రైవ్

జీడిమెట్ల, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో ఈ నెల 23 నుంచి 29 వరకు మట్టి కుప్పలు, భవనాల కూల్చివేతల వ్యర్థాలను తొలగించేందుకు అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల డీసీలు నర్సింహా, మల్లారెడ్డిలు పలు శాఖల అధికారులతో కలిసి బుధవారం సర్కిల్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. చేపట్టబోయే పనుల విధివిధానాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జీహెచ్ఎంసీ అధికారులు

వీధి కుక్కల స్వైరవిహారం : హడలెత్తిపోతున్న కాలనీవాసులు

షాపూర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): వీధి కుక్కల స్వైరవిహారంతో కాలనీవాసులు హడలెత్తిపోతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా వీధుల్లో గుంపులుగా సంచరిస్తూ పాఠశాలలకు, రోడ్డుపై వెళ్లే వాహనదారులను వెంబడిస్తూ భయాందళనకు గురి చేస్తున్నాయి. వెటర్నరీ సిబ్బందికి పలుమార్లు ఫిర్యాదు చేసినా నామమాత్రంగా కుక్కలను పట్టుకొని తరలిస్తున్నారే తప్ప పూర్తిగా నిర్మూలన దిశగా పని చేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలా తీసుకెళ్లిన కుక్కలకు ఇంజక్షన్లు చేసి, కొద్ది రోజుల తరవాత ఆ దగ్గరి కాలనీల్లోనే వదలడంతో వీటి సంఖ్య పెరిగిపోతుంది. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని లైసెన్స్ లేని వీధి కుక్కలను తరలించాలని పలువురు కోరుతున్నారు.



రోడ్డుపై గుంపులుగా వీధి కుక్కలు...

సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు పత్రం అందజేత

హైదర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి నానక్‌రాంగూడకు చెందిన భగవాన్‌దాస్ అనారోగ్యంతో అత్యవసర వైద్యచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోవడంతో అతడికి రూ.70 వేల మంజూరు చేస్తూ ఎన్‌వోసీ పత్రాన్ని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ లబ్ధిదారుడి కుటుంబసభ్యులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్‌కుమార్, చంద్రశేఖర్, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు రోడ్డు పాలు

షాపూర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): జలమండలి అధికారుల నిర్లక్ష్యంతో గాజులరామారం, సూరారం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో తాగునీరు లీకేజీ వల్ల రోడ్డు పాలవుతుంది. నీటి వృథా గురించి పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయడంలో విఫలమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. మ్యాన్‌హోల్స్ లీకేజీలతో ఎంతో నీరు వృథాగా పోతున్నా పట్టించుకోవడం లేదు. అలాగే ప్రజలకు తాగునీరు అందించడంలో నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నారన్నారు. గాజులరామారం ప్రధాన రహదారిలోని షాపూర్‌నగర్ జలమండలి కార్యాలయానికి కూతవేటు దూరంలో ప్రభుత్వ ఆస్పత్రి మలుపు వద్ద నిత్యం లీకేజీ వల్ల రోడ్డంతా జలమయం అవుతుంది. అలాగే బొంబాయి హోటల్ దగ్గర కూడా ఇదే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి వృథాగా పోతున్న నీటి లీకేజీలకు శాశ్వత మరమ్మత్తులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



లీకేజీతో రోడ్డుపై పారుతున్న తాగునీరు

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపిన కొలను హన్మంత్‌రెడ్డి

దుండిగల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): పార్టీల నాయకులు అంటే ప్రజా సమస్యలపై స్పందిస్తాం, పనులు చేస్తామని మామూలుగా ప్రతి ఒక్కరూ చెప్పుకుంటారు. కానీ పనులు చేయించడంలో జాప్యం జరుగుతూనే ఉంటుంది. కానీ ఇందుకు విరుద్ధంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తారని శంకర్‌నాయక్ నగర్ ప్రజలు కొనియాడుతున్నారు. వివరాల్లోకి వెళితే దుండిగల్ మున్సిపాలిటీ, గండిమైసమ్మ చౌరస్తాలోని 10వ వార్డులో గత పది సంవత్సరాలుగా వర్షాకాలంలో పొంగి పొర్లుతున్న డ్రైనేజీ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 10వ వార్డులో శంకర్‌నగర్ వాసుల అపార్టుమెంట్‌ల్లోకి వస్తున్న డ్రైనేజీ నీరు కారణంగా ఎంతోమంది అనారోగ్యం పాలవుతున్నారని, ఈ సమస్య నుంచి విముక్తి కలిగించాలని ఆయనను కలిసి తమ గోడును వినిపించారు. వెంటనే హన్మంత్‌రెడ్డి దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఏఈ, డీఈ వర్కింగ్ ఇన్‌స్పెక్టర్లతో మాట్లాడి చివరకు గతంలో వేసిన చిన్న పాటి డ్రైనేజీ పైప్ లైన్‌లు పూర్తిగా తొలగించి, పెద్ద డ్రైనేజీ పైప్ లైన్ వేయించి, ఈ సమస్యను ఆయన పరిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.



శంకర్‌నాయక్ నగర్‌లో డ్రైనేజీ పనులను చేస్తున్న మున్సిపల్ సిబ్బందితో కాలనీ వాసులు

ప్రభుత్వ హోమియో ఆస్పత్రి మాయం

- నిరుపయోగంగా మారిన మందులు
- కనిపించని లక్షలు విలువ చేసే ఫర్నీచర్

గచ్చిబౌలి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పథకాలకు అధికారులు తూట్లు పొడుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఆరోగ్య సంరక్షణ కోసం ఆయుష్మాన్‌భారత్ పథకాన్ని 2012లో ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మరోవైపు హోమియోపతి ఆస్పత్రిని ప్రారంభించారు. కానీ కొద్ది రోజులకే జిల్లా, మండల వైద్యాధికారులు ఈ ఆస్పత్రిని పూర్తిగా మూసివేశారు. హోమియోపతి ఆస్పత్రిని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించి మందులు, ఫర్నిచర్ సమకూర్చి వైద్యులు, సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించింది. ఈ సిబ్బందికి ప్రతినెలా జీతభత్యాలు, మందులు సైతం కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తోంది. అలాటి ప్రజా సంక్షేమ పథకాన్ని శేరిలింగంపల్లి, జిల్లా వైద్యాధికారులు తూట్లు పొడుస్తున్నారు. 2012లో లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ హోమియో ఆస్పత్రిని ప్రారంభించారు. వెంటనే సిబ్బందిని, కావాల్సిన పరికరాలు, ఫర్నిచర్ సైతం సమకూర్చింది.



తాళం వేసిన గదిలో ఉన్న మందులు

అయితే కొన్నాళ్లు సజావుగా సాగిన ఈ ఆస్పత్రి ప్రస్తుతం మూసివేశారు. కేంద్ర ప్రభుత్వానికి తెలియకుండానే ఈ ఆస్పత్రిని శేరిలింగంపల్లి, జిల్లా వైద్యాధికారులు మూసివేసినట్లు తెలుస్తోంది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులను నోటిమాటతో హఫీజ్‌పేట పట్టణ ఆరోగ్య కేంద్రానికి జిల్లా వైద్యాధికారులు పంపినట్లు సమాచారం. సిబ్బందిని లింగంపల్లి ఆరోగ్య కేంద్రానికి కేటాయించారు. హోమియో ఆస్పత్రి సేవలను నిలిపివేసి అలోపతి సేవలకే పరిమితమయ్యారు. ఇక్కడి నుంచి హఫీజ్‌పేట ఆరోగ్య కేంద్రానికి వెళ్లిన హోమియోపతి వైద్యులు అల్లోపతి సేవలు అందిస్తున్నారు. ఇక్కడ అనాధికారికంగా హోమియోపతి డాక్టర్ అలోపతి సేవలు అందించడం కొసమెరుపు.

కేంద్ర ప్రభుత్వానికి సమాచారం ఉందా?

కేంద్ర ప్రభుత్వ అధికారులకు తెలియకుండానే రంగారెడ్డి జిల్లా వైద్యాధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజాఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని ఆలోపతి వైద్యానికి లొంగన ఆరోగ్య సమస్యలను హోమియోపతి వైద్యంతో నయం చేయొచ్చనే నమ్మకంతో కేంద్రప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రజలకు హోమియోపతి వైద్యం అందిస్తున్నారు. కొన్నాళ్ల పాటు లింగంపల్లి పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు సజావుగానే సాగాయి. కనీసం హోమియోపతి ఆస్పత్రి ఉన్నట్లు సమాచారం కూడా లేకుండా పోయింది. హోమియోపతి ఆస్పత్రి సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం నెలనెలా జీతాలు చెల్లిస్తూనే ఉంది. హోమియోపతి వైద్యానికి రోజురోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతున్నపట్టికీ ఈ విషయాన్ని జిల్లా వైద్యాధికారులు విస్మరించి ఇష్టానుసారం వ్యవహరించడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆస్పత్రికి కేటాయించిన పరికరాలు, ఫర్నిచర్ ఏమయింది, మందులు మాత్రం ఓ గదిలో వేసి తాళం వేశారు. కోట్లాది రూపాయల విలువైన ఔషధాలు నిరుపయోగంగా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై రాష్ట్ర వైద్యాధికారులు, ఆయుష్మాన్‌భారత్ వైద్యాధికారులు స్పందించి లింగంపల్లి ఆరోగ్య కేంద్రంలో ఉన్న హోమియోపతి ఆస్పత్రిని తిరిగి ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

కారును దగ్ధం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

గాజులరామారం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఇంటి ముందు పార్కు చేసిన కారును గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. సూరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూరారం కాలనీలో నివాసం ఉంటున్న చిరంజీవి ఇంటి ముందు మంగళవారం రాత్రి కారును ఇంటి ముందు పార్క్ చేశాడు. తెల్లవారే సరికి తన కారు పూర్తిగా కాలి బూడిదైంది ఈ నెల 7న అర్ధరాత్రి తన ఇంటిలో అగ్ని ప్రమాదం చోటు చేసుకొని సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించింది. వరుస అగ్ని ప్రమాదాలపై కుటుంబ సభ్యులు సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ఇంటి ముందు కాలిపోయిన కారు

నిత్యం ట్రాఫిక్‌జాం

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

గచ్చిబౌలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం, హఫీజ్‌పేట ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 9.30 గంటల వరకు ఈ ప్రాంతం గుండా ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారు. ఈ ప్రాంతంలో జనాభాకు తగిన విధంగా రోడ్ల విస్తరణ జరగకపోవడం, అభివృద్ధి పనుల పేరుతో నెలల తరబడి తవ్వకాలు చేయడం కారణమని స్థానికులు వాపోతున్నారు. మరికొన్ని చోట్ల పనులు ప్రారంభించి మధ్యలో వదిలివేడంతో ఈ సమస్య మరింత జఠిలంగా మారిందన్నారు. కొండాపూర్ బొటానికల్ గార్డెన్‌మీదుగా మసీద్‌బండ, పాత ముంబై రహదారిని వంద అడుగుల రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. అయితే మసీద్‌బండ గ్రామంలో ఎక్కువశాతం ఇళ్లు కోల్పోతున్న దృష్ట్యా ఈ పనులు 8 ఏళ్లుగా నిలిచిపోయాయి. ఫలితంగా ఈ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుంది.

- గచ్చిబౌలి చౌరస్తా నుంచి లింగంపల్లి వరకు ఉన్న పాత ముంబై రహదారి రోడ్డు విస్తరణ కోసం పనులు ప్రారంభించారు. రాయదుర్గం, గచ్చిబౌలి మీదుగా పనులు పూర్తి చేసి జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయం వరకు రోడ్డును విస్తరించి వదిలేశారు. జోనల్ కార్యాలయం నుంచి లింగంపల్లి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు పనులు నిలిచిపోయాయి. ఇలా మియాపూర్ నుంచి గచ్చిబౌలి వరకు, మాదాపూర్ హైటెక్‌సిటీ తదితర ప్రాంతాల్లో కూడా ఇదే సమస్యలున్నాయి. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా విస్తరణ పనులు, చౌరస్తాల ఆధునికీకరణ వేగంగా పూర్తిచేసి ట్రాఫిక్ సమస్యకు కొంత ఉపశమనం లభిస్తుందని అభిప్రాయపడుతున్నారు.

త్రోబాల్‌లో ప్రతిభ కనబరిచిన స్వాతికి అభినందనలు

గచ్చిబౌలి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): థాయిలాండ్‌లోని బ్యాంక్‌హాక్‌లో అక్టోబరు 10, 11, 12 తేదీల్లో జరిగిన ఇంటర్నేషనల్ త్రోబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించిన మాదాపూర్‌కు చెందిన ఎర్రగుడ్ల స్వాతియాదవ్‌ను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ అభినందించారు. ఈ సందర్భంగా స్వాతిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో త్రోబాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచడం రాష్ట్రానికి, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, స్వాతి తండ్రి మధుయాదవ్ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలకు కూకట్‌పల్లి విద్యార్థి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్ 16 (ఆంధ్రజ్యోతి): బ్యాండ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలకు కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న పెండ్యాల అభిరాజ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అండర్-19 బాయ్స్ పోటీలు ఓల్డ్ అల్వాల్ సికింద్రాబాద్‌లో నిర్వహించిన పోటీల్లో జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంకట్ బుధవారం తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్, ఫ్యాకల్టీ అభిరాజ్‌ను అభినందించారు.



అభిరాజ్

బాలానగర్‌లో వ్యర్థాల తొలగింపు



వినాయకనగర్‌లో చెట్లకొమ్మను తొలగిస్తున్న సిబ్బంది

బాలానగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో నెగసీ (ఇంట్లో పనికిరాని వస్తువులు, చెట్ల కొమ్మలు) వ్యర్థాల తొలగింపును చేపట్టారు. ఫేజ్-1లో 7 రోజుల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా తొలిరోజు బా లానగర్ డివిజన్ పరిధి గడ్డి చేను, ఫిరోజ్‌గూడ లో ప్రాంతాల్లో రోడ్ల పక్కన పడేసిన వ్యర్థాలు, చెట్ల కొమ్మలను తొలగించారు. కూకట్‌పల్లిలో శానిటరీ సూపర్‌వైజర్ మనోహర్‌రెడ్డి పర్యవేక్షణలో చెట్ల కొమ్మల తొలగింపు చేపట్టారు.

మూసాపేట సర్కిల్‌లో అమలైన 'లిగాసి వేస్ట్ డ్రైవ్'

అల్లాపూర్, అక్టోబర్ 16 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశానుసారం ఈనెల 16 నుంచి 22 వరకు 'స్పెషల్ లిగాసి వేస్ట్ డ్రైవ్'లో భాగంగా బుధవారం అల్లాపూర్‌లో డ్రైవ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. మూసాపేట్ సర్కిల్ ఉప కమిషనరు రమేష్, ఏఎంఓహెచ్, కార్తిక్‌లు ఈ కార్యక్రమానికి అల్లాపూర్ డివిజన్‌లో శ్రీకారం చుట్టారు. దీని లో భాగంగా మూసాపేట్ డివిజన్ పరిధిలోని పాండురంగానగర్, మోతీనగర్‌లోని వీధుల్లో చెత్తలను వాహనాల్లో తరలించారు. మూడు రోజుల పాటు చెత్తను తరలించనున్నారు.



పాండురంగనగర్‌లో తొలగిస్తున్న వర్థ్యాలు



గుల్‌మొహర్‌పార్కు కాలనీ కూడలి వద్ద స్తంభించిన ట్రాఫిక్

నిత్యం ట్రాఫిక్‌జాం

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

గచ్చిబౌలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం, హఫీజ్‌పేట ప్రాంతాల్లో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 9.30 గంటల వరకు ఈ ప్రాంతం గుండా ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారు. ఈ ప్రాంతంలో జనాభాకు తగిన విధంగా రోడ్ల విస్తరణ జరగకపోవడం, అభివృద్ధి పనుల పేరుతో నెలల తరబడి తవ్వకాలు చేయడం కారణమని స్థానికులు వాపోతున్నారు. మరికొన్ని చోట్ల పనులు ప్రారంభించి మధ్యలో వదిలివేడంతో ఈ సమస్య మరింత జఠిలంగా మారిందన్నారు. కొండాపూర్ బొటానికల్ గార్డెన్‌మీదుగా మసీద్‌బండ, పాత ముంబై రహదారిని వంద అడుగుల రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. అయితే మసీద్‌బండ గ్రామంలో ఎక్కువశాతం ఇళ్లు కోల్పోతున్న దృష్ట్యా ఈ పనులు 8 ఏళ్లుగా నిలిచిపోయాయి. ఫలితంగా ఈ ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుంది.

● గచ్చిబౌలి చౌరస్తా నుంచి లింగంపల్లి వరకు ఉన్న పాత ముంబై రహదారి రోడ్డు విస్తరణ కోసం పనులు ప్రారంభించారు. రాయదుర్గం, గచ్చిబౌలి మీదుగా పనులు పూర్తి చేసి జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయం వరకు రోడ్డును విస్తరించి వదిలేశారు. జోనల్ కార్యాలయం నుంచి లింగంపల్లి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు పనులు నిలిచిపోయాయి. ఇలా మియాపూర్ నుంచి గచ్చిబౌలి వరకు, మాదాపూర్ హైటెక్‌సిటీ తదితర ప్రాంతాల్లో కూడా ఇదే సమస్యలున్నాయి. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు. అదే విధంగా ఇటీవల శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రధాన కూడళ్లను ఆధునీకరిస్తామని చెబుతున్న అధికారులు ఆదిశగా ఎక్కడ పనులు ప్రారంభించిన దాఖలాలు లేవు. అనేకసార్లు జడ్సీ ఉపేందర్‌రెడ్డి అధికారులతో కూడళ్లను పరిశీలించారు. ప్రధాన కూడళ్లలో రోడ్డు విస్తర్ణ జరిగితే ఈ సమస్య కొంత వరకు తీర్చవచ్చని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా రోడ్డు విస్తరణ పనులు, చౌరస్తాల ఆధునికీకరణ పనులు వేగంగా పూర్తిచేసి ట్రాఫిక్ సమస్యకు కొంత ఉపశమనం లభిస్తుందని కాలనీవాసులు అభిప్రాయపడుతున్నారు.

ప్రభుత్వ హోమియో ఆస్పత్రి మూసివేత

● నిరుపయోగంగా మారిన మందులు
● కనిపించని లక్షలు విలువ చేసే ఫర్నిచర్
● ఇబ్బందులు పడుతున్న రోగులు



తాళం వేసిన గదిలో ఉన్న మందులు



హోమియోపతి ఆస్పత్రి

గచ్చిబౌలి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పథకాలకు అధికారులు తూట్లు పొడుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఆరోగ్య సంరక్షణ కోసం ఆయుష్మాన్‌భారత్ పథకాన్ని 2012లో ప్రవేశపెట్టింది.

ఈ పథకం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మరోవైపు హోమియోపతి ఆస్పత్రిని ప్రారంభించారు. కానీ కొద్ది రోజులకే జిల్లా, మండల వైద్యాధికారులు ఈ ఆస్పత్రిని పూర్తిగా మూసివేశారు.

హోమియోపతి ఆస్పత్రిని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించి మందులు, ఫర్నిచర్ సమకూర్చి వైద్యులు, సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించింది. ఈ సిబ్బందికి ప్రతినెలా జీతభత్యాలు, మందులు సైతం కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తోంది. అలాంటి ప్రజా సంక్షేమ పథకాన్ని శేరిలింగంపల్లి, జిల్లా వైద్యాధికారులు తూట్లు పొడుస్తున్నారు. 2012లో లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ హోమియో ఆస్పత్రిని ప్రారంభించారు. వెంటనే సిబ్బందిని, కావాల్సిన పరికరాలు, ఫర్నిచర్ సైతం సమకూర్చింది. అయితే కొన్నాళ్లు సజావుగా సాగిన ఈ ఆస్పత్రిని ప్రస్తుతం మూసివేశారు. కేంద్ర ప్రభుత్వానికి తెలియకుండానే ఈ ఆస్పత్రిని శేరిలింగంపల్లి, జిల్లా వైద్యాధికారులు మూసివేసినట్లు తెలుస్తోంది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులను నోటిమాటతో హఫీజ్‌పేట పట్టణ ఆరోగ్య కేంద్రానికి జిల్లా వైద్యాధికారులు పంపినట్లు సమాచారం. సిబ్బందిని లింగంపల్లి ఆరోగ్యకేంద్రానికి కేటాయించారు. హోమియో ఆస్పత్రి సేవలను నిలిపివేసి అల్లోపతి సేవలకే పరిమితమయ్యారు. ఇక్కడి నుంచి హఫీజ్‌పేట ఆరోగ్య కేంద్రానికి వెళ్లిన హోమియోపతి వైద్యులు అల్లోపతి సేవలు అందిస్తున్నారు. ఇక్కడ అనాధికారికంగా హోమియోపతి డాక్టర్ ఆలోపతి సేవలు అందించడం కొసమెరుపు.

కేంద్ర ప్రభుత్వానికి సమాచారం ఉందా?

ఆలోపతి వైద్యానికి లొంగని సమస్యలను హోమియోపతి వైద్యంతో నయం చేయొచ్చనే నమ్మకంతో కేంద్ర ప్రభుత్వం ఈ ఆస్పత్రిని ఏర్పాటు చేసింది. కొన్నాళ్ల పాటు లింగంపల్లి పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు సజావుగానే అందాయి. ఆ తర్వాత ఆస్పత్రి ఉన్నట్లు సమాచారం కూడా లేకుండా పోయింది. అయితే రంగారెడ్డి జిల్లా వైద్యాధికారులు ఇష్టానుసారం వ్యవహరిస్తూ హోమియో ఆస్పత్రి మూసివేసి అక్కడి సిబ్బందిని ఇతర ఆస్పత్రులకు పంపించారనే ఆరోపణలు వస్తున్నాయి. హోమియోపతి ఆస్పత్రి సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం నెలనెలా జీతాలు చెల్లిస్తూనే ఉంది. హోమియోపతి ఆస్పత్రి మూసివేయడంపై ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆస్పత్రికి కేటాయించిన పరికరాలు, ఫర్నిచర్ ఎమయిందో తెలియడం లేదు. మందులు మాత్రం ఓ గదిలో వేసి తాళం వేశారు. కోట్లాది రూపాయల విలువైన ఔషధాలు నిరుపయోగంగా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై రాష్ట్ర వైద్యాధికారులు, ఆయుష్మాన్‌భారత్ వైద్యాధికారులు స్పందించి లింగంపల్లి ఆరోగ్య కేంద్రంలో ఉన్న హోమియోపతి ఆస్పత్రిని తిరిగి ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెబుతున్న వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మారేళ్ల శ్రీనివాసరావు

గచ్చిబౌలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జన్మదినం సందర్భంగా నరెడ్కో వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు బుధవారం తెలిపారు. బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ట్రెజరర్ సుభాష్‌బాబు, ఈసీ మెంబర్స్ నరేంద్రప్రసాద్, దుర్గారెడ్డి, మట్టా రమేష్, పవన్‌నాయుడు, సుధీర్‌బాబు, సభ్యులు శ్రీనివాసరావు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వందశాతం వసూలు చేయాలి: జడ్సీ



అధికారులతో మాట్లాడుతున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

గచ్చిబౌలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేయాలని, సిబ్బంది క్షేత్రస్థాయిలో పని చేసి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులకు పిలుపునిచ్చారు. బుధవారం తన చాంబర్‌లో వెస్ట్‌జోన్ పరిధిలోని సర్కిళ్ల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా సర్కిళ్లలో కొన్ని ప్రాంతాలు 34 డాకెట్లుగా సమీక్షించారు. అనంతరం జడ్సీ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.749.15 కోట్లు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, ఇప్పటి వరకు 299.35కోట్లు మాత్రమే వసూలు చేయడం జరిగిదన్నారు. గడువులోగా లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నం అందరూ చేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఆస్తి పన్ను వసూళ్లు సరిగా జరగడం లేదని, బిల్లు కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు విధులు సక్రమంగా నిర్వహించాలని మందలించారు. శేరిలింగంపల్లి, చందానగర్, పటాన్‌చెరు, యూసఫ్‌గూడ ఉపకమిషనర్లు, ఏఎంసీలు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

త్రోబాల్‌లో ప్రతిభ కనబరిచిన స్వాతికి అభినందనలు

గచ్చిబౌలి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): థాయిలాండ్‌లోని బ్యాంక్‌హాక్‌లో అక్టోబరు 10, 11, 12 తేదీల్లో జరిగిన ఇంటర్నేషనల్ త్రోబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించిన మాదాపూర్‌కు చెందిన ఎర్రగుడ్ల స్వాతియాదవ్‌ను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ అభినందించారు. ఈ సందర్భంగా స్వాతిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో త్రోబాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచడం రాష్ట్రానికి, శేరిలింగంపల్లి నియోజకవర్గానికి గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, స్వాతి తండ్రి మధుయాదవ్ పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్



మ్యాన్‌హోల్‌లో వ్యర్థాలను తొలగిస్తున్న సిబ్బంది

హైదర్‌నగర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలని డివిజన్ పీజేఆర్‌నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను స్థానికులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి స్పందించిన ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించి జీహెచ్ఎంసీ సిబ్బందితో మ్యాన్‌హోల్స్ క్లీనింగ్ చేయించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మళ్లీ సమస్య పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సంగమేష్, అగ్రవాసు, పోశెట్టిగౌడ్, వర్క్ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సూపర్‌వైజర్ శివ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

హన్మంత్‌రెడ్డి చొరవతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

దుండిగల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ, గండిమైసమ్మ చౌరస్తాలోని 10వ వార్డులో పది సంవత్సరాలుగా పొంగిపొర్లుతున్న డ్రైనేజీ సమస్య కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి చొరవతో పరిష్కారమయిందని శంకర్‌నాయక్‌నగర్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంకర్‌నగర్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు అధికారుల చుట్టూ సంవత్సరాల తరబడి తిరుగుతూనే ఉన్నారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. ఈ 10వ వార్డులో శంకర్‌నగర్‌వాసుల అపార్టుమెంట్‌ల్లోకి వస్తు న్న డ్రైనేజీ కారణంగా ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, తమకు ఈ సమస్య నుంచి విముక్తి కలిగించాలని హన్మంత్‌రెడ్డిని కలిసి తమ బాధను వినిపించారు. దీంతో స్పందించిన హన్మంత్‌రెడ్డి దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఏఈ, డీఈ వర్కింగ్ ఇనిస్పెక్టర్లతో మాట్లాడి చివరకు గతంలో వేసిన చిన్న పాటి డ్రైనేజీ పైప్‌లైన్‌లు తొలగించి, పెద్ద పైప్‌లైన్ వేయించి సమస్యను పరిష్కరించారు.

జలమండలి అధికారుల నిర్లక్ష్యం.. తాగునీరు వృథా

షాపూర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): జలమండలి అధికారుల నిర్లక్ష్యంతో గాజులరామారం, సూరారం డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో తాగునీరు లీకేజీ వృథాగా పోతోంది. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చూస్తాం, చేస్తాం అంటున్నారే తప్పా లీకేజీలకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయడంలో విఫలం మవుతున్నారని ఆరోపిస్తున్నారు. వర్షాకాలంలో నీరు పుష్కలంగా ఉన్నా, రోజు మార్చి రోజు నీరు ఇవ్వవలసి ఉండగా, 3, 4 రోజులకొకసారి ఇస్తున్నారని, వచ్చేనీరు కూడా పూర్తి సమయంలో కోతలు విధిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గాజులరామారం ప్రధాన రహదారిలోని షాపూర్‌నగర్ జలమండలి కార్యాలయానికి కూతవేటు దూరంలో ప్రభుత్వ ఆస్పత్రి మూల మలుపు వద్ద నిత్యం లీకేజీ వల్ల రోడ్డంతా జలమయం అవుతుంది. ఇదే రోడ్డులోని బొంబాయి హోటల్ వద్ద నిత్యం నీరు లీకే రహదారిలో వెళ్లే వాహనాలతో పాదాచారులు తడిచి ముద్దవుతున్నారు.

నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలి

● జేఎన్‌టీయూఏ మాజీ వీసీ లాల్‌కిషోర్



సెమినార్‌ను ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, కామాక్షిప్రసాద్, లాల్‌కిషోర్, ఉమ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): యువతలో నైపుణ్యాలను పెంచడం కోసం సాంకేతిక విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు అధ్యయనం చేయాలని జేఎన్‌టీయూ అనంతపురం మాజీ ఉపకులపతి డాక్టర్ లాల్‌కిషోర్ సూచించారు. 'వికసిత్‌భారత్-సాంకేతిక విద్యాసంస్థల పాత్ర' అంశంపై జేఎన్‌టీయూ ఆర్అండ్‌డీ విభాగం, భారతీయ శిక్షణ మండల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన జాతీయ సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాంకేతిక విద్యాసంస్థలు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు స్టార్టప్ కల్చర్‌కు మద్దతివ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూజీసీ మాజీ సభ్యుడు శివరాజ్‌సింగ్ చౌహాన్, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ కామాక్షిప్రసాద్, జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డాక్టర్ పూర్ణచందర్, డాక్టర్ ఉమ, పలువురు ఆచార్యులు, పరిశోధకులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రత్యేక జాబ్ డ్రైవ్ రేపు

అల్లాపూర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారీస్, ఎన్జీఓ నిర్మాణ్ సంయుక్తంగా శుక్రవారం అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్‌లో స్పెషల్ జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు నిర్మాణ్ ఎన్జీఓ సంస్థ ప్రతినిధి ప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ విద్యార్హత కల్గిన మహిళలకు ప్రత్యేకించి ఈ జాబ్‌మేళా ఏర్పాటు చేశామని, ప్రముఖ ఐటీ కంపెనీలతో పాటు ఉత్పాదక రంగం, ఐటీఈఎస్, రిటైల్, ఫార్మా, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, బీపీఓ రంగాల నుంచి అనేక కంపెనీలు రిక్రూట్‌మెంట్ చేయనున్నాయని ప్రకాష్ తెలిపారు. అర్హత గల అభ్యర్థులకు స్పాట్ ఆఫర్లు అందజేస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటలలోపు గాయత్రినగర్ హరిహర క్షేత్రం దేవస్థానం సమీపంలోని ప్లాట్ నెం.42లో సంప్రదించాలని కోరారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 28 ఏళ్లలోపు ఉండాలని, విద్యార్హతలు తెలిపే రెజ్యూమెతో పాటు టెన్త్, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లు, ఆధార్, 2 పాస్‌పోర్టు సైజు ఫోటోలు తేవాలని సంస్థ ప్రతినిధులు సంపత్, ప్రకాష్ తెలిపారు.

బోయినపల్లి డీఈగా బాధ్యతలు చేపట్టిన గోపాల్‌రావు



గోపాల్‌రావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): బోయినపల్లి విద్యుత్‌శాఖ డీఈగా గోపాల్‌రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల విద్యుత్ శాఖ చేపట్టిన బదిలీలలో ఇక్కడ డీఈగా పని చేసిన భిక్షపతి సైబర్‌సిటీకి బదిలీపై వెళ్లడంతో రంగారెడ్డి జిల్లా మాస్టర్ ప్లాన్ డీఈగా విధులు నిర్వహిస్తున్న గోపాల్‌రావు బదిలీపై బోయిన్‌పల్లి డిఈగా వచ్చారు. బాధ్యతలు చేపట్టిన డీఈని సీబీడీ ఏడీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ లక్ష్మీనారాయణ, సీబీడీ సిబ్బంది, ఏడీఈలు, ఏఈలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



సీఐకి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

బాలానగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): బాలానగర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహ్మారాజును కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, నేతలు గోపిశెట్టి రామవేంద్ర, మున్సిపల్ మాజీ వైస్‌ప్రెసిడెంట్ లక్ష్మయ్య, సతీష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అక్రం సీఐని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

● **బండిని కలిసిన కాంగ్రెస్ నేతలు**

బాలానగర్: కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌ను నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు బాలానగర్ పార్టీ కార్యాలయంలో కలిశారు. డివిజన్ల వారీగా డివిజన్‌లలో నెలకొన్న సమస్యలపై బండి రమేష్‌తో చర్చించారు.

సద్భావనా అవార్డుల ప్రదానోత్సవానికి బండి రమేష్‌కు ఆహ్వానం

ఫతేనగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఈ నెల 19న నిర్వహించనున్న సద్భావన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, పార్టీ నాయకులకు గోపిశెట్టి రాఘవేంద్ర ఆహ్వాన పత్రికను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో కుల, మత విద్వేశాలు లేకుండా ఉండాలని రాజీవ్‌గాంధీ నిత్యం తపించేవాడని, 1990, అక్టోబరు 19న ఆయన హైదరాబాద్‌కకు వచ్చినప్పుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రస్తుత బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సద్భావన పేరుతో చేపట్టిన కార్యక్రమంలో చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ పార్టీ జెండాను ఎగురవేసారని అప్పటి నుంచి ఈ కార్యక్రమం కొనసాగుతోందని ఆయన తెలిపారు. శేరి సతీష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ పట్లోళ్ల నాగిరెడ్డి, అశోక్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువులో చేపపిల్లలను వదిలేందుకు కృషి చేస్తా

షాపూర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గాజులరామారం పెద్దచెరువులో చేపపిల్లలను పెంచేందుకు చేపపిల్లలను వదిలేందుకు కృషి చేయాలని మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నే రాజు, గాజులరామారం ఫిషరీస్ సొసైటి జనరల్ సెక్రటరీ ఈగ అంజనేయులు కోరారు. మన్నే రాజును ఈగ ఆంజనేయులు సూరారంలోని ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు వెంకటేష్‌ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

సమస్య ఏదైనా సరే పరిష్కరించేందుకే మేమున్నాం

ప్రశ్నించే హక్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ● 'ఆంధ్రజ్యోతి'తో కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ హరికృష్ణయ్య

ఇంటర్వ్యూ...



కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్ 16 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ప్రశ్నించే హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాప్రయోజనాల కోసం అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించి పనులు చేయించుకునే విధంగా ప్రజలు భాగస్వాములు కావాలని జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ డీసీ (డిప్యూటీ కమిషనర్) హరికృష్ణయ్య అన్నారు. ప్రజలు, ప్రభుత్వ అధికారులు వేర్వేరు కాదని, ప్రజలకు సేవలు అందించేందుకే తామున్నామని తెలిపారు. సమస్య ఏదైనా వాటిని పరిష్కరించే బాధ్యత తమదేనని ఆయన తెలిపారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలను వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి: సర్కిల్ పరిధిలో అభివృద్ధి, పనులు సాగుతున్న తీరు ఎలా ఉంది.

డీసీ: ప్రస్తుతం రానున్న రెండు, మూడు నెలల పాటు సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం, కమ్యూనిటీహాల్స్ పనుల కోసం రూ.3 నుంచి రూ.4 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయి. కూకట్‌పల్లి, బాలానగర్ మండలాల పరిధిలో ప్రభుత్వ స్థలాలు ఉంటే ఇవ్వాలని తహసీల్దార్‌లకు లేఖలు రాశాం. 200 గజాల నుంచి ఎంత స్థలం ఇచ్చినా వాటిని ప్రజాప్రయోజనాల కోసం ఆయా కాలనీలు, బస్తీల ప్రజలు ఉపయోగించుకునేలా అభివృద్ధి చేసే యోచనలో ఉన్నాం.

పరిసరాల పరిశుభ్రతపై ఏం చేస్తున్నారు

బహిరంగ ప్రదేశాల్లో జీవీపీ పాయింట్లు లేకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా. నేను వచ్చే సరికి 82 జీవీపీ పాయింట్లు ఉండగా.. 78 ఎత్తేశాం. బాలానగర్‌లో రెండు, ఓల్డ్‌బోయిన్‌పల్లిలో రెండు చొప్పున ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లోన బస్తీల ప్రజలకు అవగాహన కల్పించి, ఆటో రిక్షాల్లో చెత్తవేసేలా చూస్తున్నాం. త్వరలోనే బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేయకుండా జాగ్రత్తలు తీసుకుంటాం.

అక్రమ నిర్మాణాలపై తీసుకుంటున్న చర్యలు ఏమిటి

అక్రమ నిర్మాణాలను ఎప్పటికప్పుడు గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నాం. ప్రజలు, నాయకులు, స్వచ్ఛంద సంస్థల నుంచి వస్తున్న ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని మా సిబ్బందిని పంపించి క్షేత్రస్థాయిలో పనుల గురించి ఆరా తీస్తున్నాం. నోటీసులకు స్పందించి పనులు ఆపకపోతే ఎస్‌టీపీకి లేఖ రాస్తున్నాం. అక్కడ వారు నిర్మాణాలను కూల్చివేయడం, సీజ్ చేయడం నిరంతరం జరుగుతున్న ప్రక్రియ. ఇప్పటికే 70 భవనాలకు నోటీసులు ఇచ్చాం. ప్రభుత్వ నిబంధనలు, న్యాయస్థానాలకు లోబడి మా పరిధిలో మేము ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం.

ఆస్తి పన్ను వసూళ్లు ఎలా ఉన్నాయి

2024-25లో రూ.125 కోట్ల పన్ను వసూళ్ల కావాల్సి ఉండగా.. రూ.100 కోట్లు వసూలు చేయమని ఆదేశాలున్నాయి. ఇప్పటికే మొదటి ఆరు నెలల్లోనే రూ.60 కోట్లు వసూలు చేశాం. సెల్ఫ్ అసెస్‌మెంట్ విషయంలో నిర్మాణదారులు కావాలని తప్పు చేస్తే భారీ జరిమానాలు విధిస్తాం. నగదు తీసుకోకపోవడంతో బస్తీల్లో ఆస్తిపన్ను వసూళ్లు బాగా తగ్గిపోయాయి. మాకు ఇచ్చిన టార్గెట్ 100 శాతం రీచ్ అయ్యేందుకు వారం వారం సమీక్షలు చేస్తూ పన్ను వసూళ్లను వేగవంతం చేస్తున్నాం.

ప్రజలకు మీరిచ్చే సందేశం

స్వార్థం లేకుండా కాలనీలు, బస్తీల ప్రజల కోసం ఉపయోగపడేందుకు ఏ పని కోసమైనా మమ్మల్ని సంప్రదించొచ్చు. ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా ప్రజల కోసం ఏ పని అడిగినా మేము కాదనం. ప్రతీ సోమవారం ప్రజావాణి లేదా పనిదినాల్లో సాయత్రం 3 నుంచి 4 గంటల మధ్యలో నేరుగా నన్ను కలిసి రాతపూర్వకంగా సమస్యను తెలియజేస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటా.

వీధికుక్కల స్వైర విహారం

షాపూర్‌నగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): వీధికుక్కలు కాలనీలు, బస్తీల్లో స్వైరవిహారం చేస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా వీధుల్లో గుంపులు, గుంపులుగా సంచరిస్తు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను, వాహనదారులను వెంబడిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈ విషయంపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారే తప్పా శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టుకెళ్లిన కుక్కలను ఇంజక్షన్‌లు చేసి వారం రోజుల తరువాత గుట్టుచప్పుడు కాకుండా కాలనీల్లో వదిలి వేస్తున్నట్లు తెలిపారు.

● **ఏడుపాయల వనదుర్గామాతకు శ్రీరంగం పూజలు**



కూకట్‌పల్లి కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏడుపాయల వనదుర్గామాతను బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్ర త్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కృష్ణరాజ్‌పూత్, కృష్ణచైతన్య, జబీన్ కోషి పాల్గొన్నారు.

- ఫతేనగర్, ఆంధ్రజ్యోతి

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కేసు

● నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ రష్మీ పెరుమాళ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నగరంలో హోటళ్లు, లాడ్జలల్లో జరి గే సమావేశాలు, సదస్సులకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ అన్నారు. నార్త్‌జోన్ పరిధిలోని హోటళ్లు, లాడ్జిల నిర్వాహకులతో బుధవారం డీసీపీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. హోటళ్లు, లాడ్జీలల్లో వ్యభిచారం, డ్రగ్స్ వినియోగం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవడం నిర్వాహకుల బాధ్యతనే అన్నారు. ఆయా హోటళ్లలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే హోటళ్లను సీజ్ చేయడంతో పాటు నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎలాంటి పోలీస్ అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మెట్రోపోలీస్ లాడ్జ్ నిర్వాహకులపై కేసులు నమోదు చేశామని, సదరు లాడ్జ్‌ను కూడా సీజ్ చేశామని తెలిపారు. ఈ సదస్సులకు హాజరైన వ్యక్తి ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహం ధ్వంసం చేసిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని సమావేశం నిర్వహించినట్లు డీసీపీ తెలిపారు. ఈ సమావేశానికి నార్త్‌జోన్ పరిధిలోని 200 మంది హోటళ్లు, లాడ్జీల నిర్వాహకులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలకు కూకట్‌పల్లి విద్యార్థి



అభిరాజ్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బ్యాండ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలకు కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న పెండ్యాల అభిరాజ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అండర్-19 బాయ్స్ పోటీలు ఓల్డ్ అల్వాల్ సికింద్రాబాద్‌లో నిర్వహించిన పోటీల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంకట్ బుధవారం తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్, ఫ్యాకల్టీ అభిరాజ్‌ను అభినందించారు.

బాలానగర్‌లో వ్యర్థాల తొలగింపు



వినాయకనగర్ చెట్లకొమ్మను తొలగిస్తున్న సిబ్బంది

బాలానగర్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో నెగసీ (ఇంట్లో పనికిరాని వస్తువులు, చెట్ల కొమ్మలు) వ్యర్థాల తొలగింపును చేపట్టారు. ఫేజ్-1లో 7 రోజుల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా తొలిరోజు బాలానగర్ డివిజన్ పరిధి గడ్డి చేను, ఫిరోజ్‌గూడలో ప్రాంతాల్లో రోడ్ల పక్కన పడేసిన వ్యర్థాలు, చెట్ల కొమ్మలను తొలగించారు. కూకట్‌పల్లిలో శానిటరీ సూపర్‌వైజర్ మనోహర్‌రెడ్డి పర్యవేక్షణలో చెట్ల కొమ్మల తొలగింపు చేపట్టారు.

మూసాపేట సర్కిల్‌లో అమలైన 'లిగాసి వేస్ట్ డ్రైవ్'



పాండురంగనగర్‌లో వర్థ్యాలను తొలగిస్తున్న దృశ్యం

అల్లాపూర్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశానుసారం ఈనెల 16 నుంచి 22 వరకు 'స్పెషల్ లిగాసి వేస్ట్ డ్రైవ్'లో భాగంగా బుధవారం అల్లాపూర్‌లో డ్రైవ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. మూసాపేట్ సర్కిల్ ఉప కమిషనరు రమేష్, ఏఎంఓహెచ్, కార్తిక్‌లు ఈ కార్యక్రమానికి అల్లాపూర్ డివిజన్‌లో శ్రీకారం చుట్టారు. దీని లో భాగంగా మూసాపేట్ డివిజన్ పరిధిలోని పాండురంగానగర్, మోతీనగర్‌లోని వీధుల్లో చెత్తలను వాహనాల్లో తరలించారు. మూడు రోజుల పాటు చెత్తను తరలించనున్నారు.